# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## కలెక్టర్ కార్యాలయము, కృష్ణాజిల్లా

## వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల ప్రకటన

రిఫరెన్స్ నెం. A / 1 / 16 తేది: -02-2017.

**కృష్ణాజిల్లా జిల్లాలోని వివిధ శాఖలలో వికలాంగులకు రిజర్వు చేయబడిన వివిధ ఉద్యోగాల నియామకపు ప్రకటన 2016.**

**ఈ క్రింది ప్రకటించిన ఖాళీలు అన్నియు పూర్తిగా కృష్ణాజిల్లా స్థానికత కలిగిన వారికి మాత్రమే ఇవ్వబడును.**

1. వికలాంగుల బ్యాక్‌లాగ్ గ్రూప్-IV, క్లాస్-IV మరియు టెక్నికల్ ఉద్యోగాలు పరిమిత నియామకపు కొరకు దిగువ అనుబంధంలో ఇవ్వబడిన నిర్ణీత ప్రొఫార్మాలో ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 15 రోజుల లోగా అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులను సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, కలెక్టరు కార్యాలయపు ఆవరణ, మచిలీపట్నం, కృష్ణాజిల్లాలో దాఖలు చేయవలెను.
2. G.O.Ms.No.396, GAD (SER.A) Department, ప్రకారం వయస్సు తేది: 01-07-2016 నాటికి అభ్యర్థి కనీస వయస్సు 18 సం॥లు నిండి ఉండాలి. అలాగే గరిష్ఠ వయస్సు 52 సం॥లు దాటి ఉండరాదు.
3. G.O.Ms.No.31 Women Development Child Welfare (DW) Department, తేది: 01-12-2009 ప్రకారం ఏర్పాటు చేయబడిన జిల్లా మెడికల్ బోర్డు/సదరం క్యాంపులో జారీ చేయబడి కనీసం 40% వైకల్యముతో ధృవీకరణ పత్రం దరఖాస్తుతో పాటు జతపరచాలి. బధిరులకు పై ఉత్తర్వుల మేరకు ఉద్యోగ రిజర్వేషన్‌కు సూచించిన కనీస అంగవైకల్య అర్హత 75% కలిగి ఉండాలి. అభ్యర్థులకు మెరిట్ సమానంగా వచ్చినచో అధిక అంగవైకల్యముకల అభ్యర్థులకు ఎంపికలో ప్రాధాన్యత కల్పించబడును.
4. అభ్యర్థులు తాము దరఖాస్తుతోపాటు విద్యార్హతలు/పుట్టిన తేది/టెక్నికల్/ఇతర అర్హతలు తెలుపు ధృవపత్రముల ప్రతులను మరియు ఎంప్లాయ్‌మెంట్ కార్డు జిరాక్స్ ప్రతిని తప్పక జతపరచాలి. దరఖాస్తులో దరఖాస్తు దారుని ఫోన్ నెంబర్ తప్పక సూచించవలెను.
5. ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No. 52 LET Dept, dt. 19.04.2012 ప్రకారము ఉద్యోగ ప్రకటన తేదినాటికి అభ్యర్థులు తమ పేరును జిల్లా ఉపాధి కార్యాలయము నందు నమోదు చేసుకొని ఉండవలెను. నమోదు చేసుకోని వారు ధరఖాస్తు చేసిన ఎడల వారికి ఎంప్లాయిమెంటు సీనియారిటి మార్కులు కేటాయించబడవు.
6. దరఖాస్తుతో పాటు ఇటీవలి రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోగ్రాఫ్‌లను జతపరచాలి. ఫోటోగ్రాఫ్ పైన ముందు భాగంలో ఇంకుతో అభ్యర్థి సంతకం చేయాలి. ఒకటి దరఖాస్తుకు అతికించాలి మరొకటి పిన్ చేయాలి.
7. 4 నుండి 10వ తరగతి వరకు స్టడి సర్టిఫికేట్ జతచేయాలి. పాఠశాలలో చదవని పక్షంలో ఆ ఏడు సంవత్సరాల కాలానికి సంబంధించి తత్సంబంద తహసిల్దారుచే పొందిన ధృవీకరణ పత్రము నిర్ణీత దరఖాస్తులో (ఎనగ్జెర్ ఎ) జతచేయాలి.
8. ప్రకటనలో పేర్కొనిన ఉద్యోగములకు సూచించిన విద్యార్హతలకు సంబంధించిన ఉత్తీర్ణత మార్కుల జాబితాను (మెమో) తప్పక జతపరచవలెను. అలా జత చేయని పక్షములో దరఖాస్తును తిరస్కరించబడును.
9. ఇది వరకే ప్రభుత్వ ఉద్యోగులైన అభ్యర్థులు ఈ ప్రకటననుసరించి దరఖాస్తు చేసుకొనదలిచినచో వారి పై అధికారి యొక్క అనుమతి పత్రముతో మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను. లేని యెడల దరఖాస్తు తిరస్కరించబడును.
10. ఏ కేటాగిరికి కేటాయించిన పోస్టులకు ఆ కేటాగిరికి చెందిన అంగవైకల్యము కల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయవలెను. ఉదా.. అంధులకు కేటాయించిన పోస్టులను అంధులు మాత్రమే దరఖాస్తు చేయవలెను. ఇతర అంగవైకల్యము కలవారు దరఖాస్తు చేయరాదు. చేసిన యెడల దరఖాస్తు తిరస్కరించబడును.

**పైన పేర్కొన్న ధృవపత్రాలు జతచేయని యెడల దరఖాస్తులు తిరస్కరించబడును.**

11. అభ్యర్థులు తమ అర్హతలను బట్టి ప్రతి ఉద్యోగమునకు విడివిడిగా దరఖాస్తు చేయవలసి ఉంటుంది. లేనిచో అభ్యర్థి మొదట సూచించిన ఉద్యోగమునకు మాత్రమే అట్టి దరఖాస్తును పరిశీలించబడుతుంది.
12. పూర్తిచేసిన దరఖాస్తులు సీల్డ్ కవర్‌లో ఉంచి ఏ ఉద్యోగానికి దరఖాస్తు చేస్తున్నారో కవర్‌పై స్పష్టంగా వ్రాసి జిల్లా కలెక్టర్, కృష్ణాజిల్లా గారి పేరున రిజిష్టర్ పోస్టు ద్వారా లేదా నేరుగా గాని నిర్ణీత తేదీలోగా సమర్పించవలెను. నిర్ణీత తేది తర్వాత చేరిన దరఖాస్తులు స్వీకరించబడవు.
13. అర్హత లేని మరియు అసంపూర్తి ధరఖాస్తులు తిరస్కరించబడును మరియు ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
14. అంధులు మరియు బధిరులు వారికొరకై నడుపబడుచున్న ప్రత్యేక పాఠశాలలో చదివినట్లైతే వారియొక్క తల్లిదండ్రుల నివాస ప్రాంతాన్ని వారి స్థానిక ప్రాంతంగా గుర్తిస్తారు. అందుకు సంభందించి తల్లి దండ్రుల నివాస ధృవీకరణ పత్రము అందజేయవలెను.
15. పోస్టుల ఖాళీల వివరములు ఈ దిగువ ఇవ్వబడినవి సందర్భాన్ని బట్టి ఈ ప్రకటనలోని ఉద్యోగాల సంఖ్య పెరగవచ్చు లేక తగ్గవచ్చు లేదా పూర్తిగా ప్రకటన రద్దు చేయు అధికారము జిల్లా కలెక్టరు వారికి కలదు.
16. జతచేయవలసిన పత్రములు తప్పనిసరిగా దరఖాస్తుతోపాటు జతచేయవలెను. జతచేయవలసిన పత్రములు దరఖాస్తు చేసిన పిమ్మట పంపినట్లయితే వాటిని పరిగణలోనికి తీసుకొనబడవు.

పూర్తి ప్రకటన, నిబంధనలు క్షుణంగా చదివి, జతచేయు పత్రములు, నమూనా ధరఖాస్తు ఫారముకి జతచేసి పూర్తి చేసిన ధరఖాస్తు ఫారమును ప్రకటన వెలువడిన తేది నుండి 15 రోజుల లోగా సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిబావంతుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, కలెక్టరు కార్యాలయము ఆవరణ, మచిలీపట్నం కృష్ణాజిల్లా వారి కార్యాలయమునకు సమర్పించవలెయును. నమూనా దరఖాస్తు ఫారము, ప్రకటన పూర్తి వివరములు జతచేయు పత్రములు మరియు (ఎనెగ్జర్–ఎ)కొరకు www.krishna.ap.nic.in ని దర్శించి వివరములు పొందగలరు.

**సం/- బాబు ఎ., ఐ.ఏ.యస్.**
**జిల్లా కలెక్టర్, కృష్ణాజిల్లా**

# వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల ప్రత్యేక నియామకాలు – 2016
# దరఖాస్తు

**జిల్లా కలెక్టర్, కృష్ణాజిల్లా గారికి**

| అభ్యర్థి పాస్‌పోర్ట్ సైజు ఫోటో, ఫోటోపై అభ్యర్థి సంతకం |
|---|

....................................... ఉద్యోగం కొరకు దరఖాస్తు

1. అభ్యర్థి పూర్తిపేరు :
(విడి అక్షరాలలో ఇంటి పేరుతో సహా)
2. తండ్రి పేరు :
3. పుట్టిన తేది :
4. జన్మస్థలము :
5. శాశ్వత చిరునామా :
6. ప్రస్తుత చిరునామా :
7. కులము : మొబైల్ ఫోన్ నెం.:
8. వికలాంగత్వ వివరములు (✓) :
I) ఎ) అంధులు-VH ( ) బి) బదిరులు-HH ( ) సి) శారీరక వికలాంగులు-OH ( )
II) అంగవైకల్య శాతం (సదరం సర్టిఫికేట్ ననుసరించి) :
9. మాతృభాష :
10. విద్యార్హతలు :
ఎ) సాధారణ విద్యార్హత (అకడమిక్) :
బి) సాంకేతిక విద్యార్హత :
11. 4వ తరగతి నుండి అర్హత పరీక్ష వరకు దరఖాస్తుదారు చదివిన సంస్థ లేదా సంస్థల పేర్లు. (స్టడి సర్టిఫికెట్ జతపరచవలెను.)

| పూర్తి చిరునామాతో సంస్థ పేరు గ్రామం/మండలం/జిల్లా | ప్రవేశించిన తేది | వదిలివేసిన తేది | ఉత్తీర్ణమైన తరగతి |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

12. అర్హత పరీక్ష మార్కుల వివరములు

| రిజిస్టర్డ్ నెం. | పాసైన పరీక్ష మరియు తేది | సాధించిన మార్కులు | మొత్తం మార్కులు | శాతం |
|---|---|---|---|---|
| | | | | |

ఏ మెడికల్ అథారిటి చేత నేను ప్రభుత్వ సర్వీసుకు అనర్హుడని ఎప్పుడు ప్రకటించలేదు మరియు ఈ దరఖాస్తులో తెలిపిన వివరాలు నాకు తెలిసినంత వరకు వాస్తవమేనని ధృవీకరిస్తున్నాను.

**ప్రదేశము :**

**తేది :** **దరఖాస్తుదారు సంతకం**

**గమనిక:** 1) ప్రకటనలో పేర్కొనిన ఉద్యోగములకు సూచించిన విద్యార్హతలకు సంబంధించిన ఉత్తీర్ణత మార్కుల జాబితా, మెడికల్ బోర్డ్ (సదరము)చే జారీచేయబడిన అంగవైకల్య ధృవీకరణ పత్రము, పుట్టిన తేది మరియు నివాస ధృవపత్రములు అభ్యర్థి సంతకముతో ధృవీకరించి జతపరచవలెను. 2) ***ప్రతి ఉద్యోగమునకు విడివిడిగా దరఖాస్తు చేయవలెను.*** 3) ఇది వరకే ప్రభుత్వ ఉద్యోగులైన అభ్యర్థులు ఈ ప్రకటననుసరించి దరఖాస్తు చేసుకొనదలిచినచో వారి పై అధికారి యొక్క అనుమతి పత్రముతో మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను. లేని యెడల దరఖాస్తు తిరస్కరించబడును.

**ANNEXURE - A**
**CERTIFICATE OF RESIDENCE**

(To be produced by such candidates who have not studied in any educational Institution during the whole or any part* of the relevant 4/7 years period but claim to be local candidates by virtue of residence for which their claim as local candidates.

It is hereby certified.

(a) that

Sri/Smt./Kum________________________________________________________________

S/o.W/o.D/o .___________________________________________appeared for the first

time for the Matriculation (S.S.C.) Examination

in__________________________(Month)____________________(Year).

(b) That he/she has not studied in any educational institution during the whole/or part of the 4/7 consecutive academic years ending with the academic year in which he/she first appeared for the aforesaid examination.

(c) that in the 4/7 years immediately preceding the commencement of the aforesaid examination he/she resided in the following place/places namely;

| Sl.No. | Village | Mandal | District | Period |
|---|---|---|---|---|
| 1 | | | | |
| 2 | | | | |
| 3 | | | | |
| 4 | | | | |
| 5 | | | | |
| 6 | | | | |
| 7 | | | | |

OFFICE SEAL:

STATION:

DATED:

Officer of Revenue Department not below the rank of Mandal Revenue Officer holding independent Charge of a Mandal.